క్లుప్తంగా

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన శ్యామ్‌కుమార్

కొయ్యలగూడెం: కొయ్యలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా ఎల్.శ్యామ్‌కుమార్ ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన పదోన్నతితో ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన ప్రిన్సిపాల్ నల్లజర్ల శ్రీహరికృష్ణకు అధ్యాపకులు ఈ సందర్భంగా వీడ్కోలు పలికారు.

ఎంపీపీకి పరామర్శ

జంగారెడ్డిగూడెం రూరల్: లక్కవరానికి చెందిన ఎంపీపీ కొదమ జ్యోతిని ఆదివారం ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ పరామర్శించారు. ఇటీవల ఎంపీపీ జ్యోతి మేనమామ వీఆర్‌ఏ కొదమ సుబ్బారావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సుబ్బారావు చిత్రపటానికి సునీల్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీపీని పరామర్శించారు.

కుర్చీల బహూకరణ



ఆలయానికి కుర్చీలను అందజేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానానికి దాత కుర్చీలను బహూకరించారు. పట్టణానికి చెందిన శ్యామ్‌రాజ్ కో హోమ్ నీడ్స్ - ఫర్నీచర్ యాజమాన్యం రూ.40 వేలు విలువ కలిగిన 200 నీల్ కమల్ కుర్చీలను ఆదివారం ఈవో మానికల రాంబాబు, కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు కర్పూరం పార్థ వెంకట సుబ్బారావు, యామినీ ప్రియ, పోలూరి భరత్, ప్రియ మౌనికలను ఆలయ కమిటీ చైర్మన్ గూడపాటి రాధాకృష్ణ అభినందించారు.

క్రైస్తవుల శిలువ మార్గం



శిలువ మార్గం నిర్వహిస్తున్న విశ్వాసులు

కొయ్యలగూడెం: ఉపవాస దీక్షలతో సత్‌ప్రవర్తనకు మార్గం ఏర్పడుతుందని పాస్టర్ స్టీఫెన్ పేర్కొన్నారు. వేదాంతపురంలో ఆదివారం క్రైస్తవులు సిలువ మార్గం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన స్టీఫెన్ శిలువ మార్గం ర్యాలీని ప్రారంభించారు. ఆర్‌సీఎం సంఘంలో వెయ్యి మందికి పైగా విశ్వాసులు సిలువ మార్గంలో పాల్గొనగా పాస్టర్లు శిలువ లాగుతూ క్రీస్తు గీతాలను ఆలపించారు. విచారణ సహాయక గురువులు ఫాదర్ రీచార్డ్ బాబు, ఉపదేశి సురేష్, సంఘ పెద్దలు కూనపాము ఏసు, సూదిపాము శ్రీను, పట్టపు మధు, కూనపాము శివ, యూత్ సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సందీప్

లింగపాలెం: నరసన్నపాలెం శివారు తిమ్మక్కపాలెంకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త బుల్లా అప్పారావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం రాష్ట్ర లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, నేతలు అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అప్పారావు భార్య మరియమ్మను ఓదార్చి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని సందీప్ అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముళ్లపూడి సుమన్, సర్వేశ్వరరావు, మధు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

జంగారెడ్డిగూడెం రూరల్ : పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని లక్కవరం సొసైటీ చైర్మన్ దల్లి నాగేశ్వరరావు అన్నారు. లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థులకు ఆయన విద్యా సామగ్రి, స్వీట్లు పంపిణీ చేశారు.

నేటినుంచి పదో తరగతి పరీక్షలు

కుక్కునూరు: నేటినుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు మండల వ్యాప్తంగా 360 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. కుక్కునూరు జిల్లా పరిషత్ హైస్కూల్, కేజీబీవీ పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో తెల్లా బాబురావు చెప్పారు.

20 నుంచి బ్రహ్మోత్సవాలు

కొయ్యలగూడెం: స్వయంభు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత మదన గోపాలస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ సంహిత పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పాలకమండలి చైర్మన్ మద్దు గోపి తెలిపారు. 20వ తేదీన స్వామివారి కల్యాణం,21న గ్రామోత్సవం, 22న సామూహిక కుంకుమార్చన, 23న సుదర్శన హోమం, మహాశాంతి హోమం, 24న పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, మధ్యాహ్నం నుంచి అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పల్లెల్లో ఆరోగ్య వికాసం



చక్రదేవరపల్లిలో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్



పంగిడిగూడెంలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం



లింగపాలెం మండలం రేచర్లలో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లినిక్

- వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఆరోగ్య విప్లవం
- గ్రామాలకు చేరిన మెరుగైన వైద్యసేవలు

జంగారెడ్డిగూడెం: పల్లెల్లో ఆరోగ్యం వెల్లివిరిసేలా వైద్యం వికసిస్తోంది. పేదవానికి అందని ద్రాక్షలా ఉన్న వైద్యం చేరువ అవుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దార్శనికతతో పల్లెల్లో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు వికసిస్తున్నాయి. పెద్ద పట్టణాలు, మండల కేంద్రాలకు పరిమితమైన వైద్య సేవలు గ్రామాలకు చేరాయి. ప్రతి 2500 మంది జనాభాకు ఒక విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో విలేజ్ క్లినిక్‌లు సేవలు అందిస్తుండగా, వాటికి అవసరమైన భవనాలు సైతం రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోంది.

శరవేగంగా నిర్మాణాలు

వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ల నిర్మాణాలు శరవేగంగా రూపొందుతున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తయి వాటిలో సేవలు అందిస్తుండగా, మరికొన్ని భవనాల నిర్మాణాలు వివిధ స్థాయిల్లో ఉన్నాయి. చింతలపూడి నియోజకవర్గంలో మొత్తం 61 వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు. వీటిలో 9 భవనాలు వైద్యారోగ్యశాఖకు ఇప్పటికే అప్పగించారు. మిలిగినవి వివిధ స్థాయిలో నిర్మాణదశలో ఉన్నాయి. ఒక్కొక్క భవనానికి రూ. 20.80 లక్షలు వెచ్చిస్తున్నారు. నియోజకవర్గంలో నిర్మించే మొత్తం 61 భవనాలకు రూ.12.69 కోట్లు ఖర్చు అవుతోంది.

అందిస్తున్న సేవలు

వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా చిన్న చిన్న జబ్బులకు కూడా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు దూరమయ్యాయి. బీఎస్సీ నర్సింగ్ అర్హత ఉన్న వారిని నియమించి 12 రకాల వైద్య సేవలను అందిస్తున్నారు. అలాగే 14 రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఆసుపత్రులలో 65 రకాల మందులతో పాటు, 67 రకాల ప్రాథమిక వైద్య పరికరాలను సైతం అందుబాటులో ఉంచారు. టెలీ మెడిసిన్ సేవలను సైతం విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచింది. గర్భిణులకు, చిన్నారులకు అవసరమైన సేవలు, నవజాత శిశు సంరక్షణ, కుటుంబ నియంత్రణ, గర్భ నిరోధక సేవలు, అంటువ్యాధుల నిర్వహణ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, తీవ్రమైన సాధారణ అనారోగ్యాలు, చిన్న జబ్బులకు చికిత్సను అందిస్తున్నారు. అలాగే ఈఎన్‌టీ, నోటి సంబంధిత, వృద్ధాప్య వ్యాధులు, వ్యాధుల స్క్రీనింగ్ తదితర సేవలు క్లినిక్‌ల ద్వారా అందుతున్నాయి.

వైద్యానికి పెద్దపీట



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యతో పాటు వైద్యానికి పెద్ద పీట వేశారు. చదువు, వైద్యం రెండూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భూమి పోషిస్తాయని సీఎం జగన్ నమ్మారు. దానికనుగుణంగా వైద్యసేవలను విస్తరిస్తున్నారు. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల వద్ద స్థానికంగా ప్రజలకు వైద్యం అందుతోంది. అత్యవసర వైద్యానికి తప్ప, చిన్న చిన్న వైద్య సేవలను వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. 12 రకాల వైద్యసేవలు, 65 రకాల మందులతో క్లినిక్ ఎల్లప్పుడు ప్రజలకు చేరువగా సేవలు అందిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యానికి ఇంత శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రజలు చిరకాలం కొనసాగించుకోవాల్సిన అవసరం ఉంది.

– కంభం విజయరాజు, వైఎస్సార్‌సీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త

చింతలపూడి నియోజకవర్గంలో వివరాలు

మొత్తం హెల్త్ క్లినిక్‌లు	61
నిర్మాణాలు పూర్తయ్యి వైద్యారోగ్యశాఖకు అప్పగించినవి	09
పనులు పూర్తయినవి	12
చివరి దశలో ఉన్నవి	08
శ్లాబ్ లెవెల్‌లో	07
రూఫ్ లెవెల్‌లో	14
బేస్‌మెంట్ లెవెల్‌లో	09
బేస్‌మెంట్ కన్నా కింద స్థాయి	02

వైఎస్సార్ సీపీదే గెలుపు..



ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం: మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పొత్తుల పార్టీలు చిత్తవడం ఖాయమని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని దుద్దుకూరులో ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఫ్యాన్ గాలి బలంగా వీస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికల కురుక్షేత్రంలో వార్ వన్‌సైడ్ అవడం ఖాయమన్నారు. 175 స్థానాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు అఖండ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పోలవరం వైఎస్సార్ సీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి గెలుపును జగనన్నకు బహుమతిగా ఇస్తామని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌ను అఖండ విజయంతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

శ్రీవారి సేవలో...



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సినీ నటుడు సుభాష్

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ సుభాష్ ఆదివారం కుటుంబ సమేతంగా సందర్శించారు. స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో పండితుల నుంచి వేద ఆశీర్వచనాన్ని పొందారు. గీతాగోవిందం, ప్రతిరోజూ పండుగే చిత్రాలు తనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయని, అలాగే ఎంసీఏ, శతమానం భవతి వంటి హిట్ చిత్రాల్లో తాను నటించినట్లు సుభాష్ చెప్పారు.

ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించండి



నాగళ్లవారిగూడెంలో ఓట్లు అభ్యర్థిస్తున్న కంభం విజయరాజు

లింగపాలెం: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్ సీపీని అఖండ విజయంతో గెలిపించాలని ఆ పార్టీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు ఓటర్లను కోరారు. లింగపాలెం మండల పుప్పాలవారిగూడెం గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ చైర్మన్ ఏపూరి సూరిబాబు అధ్వర్యంలో ఆదివారం చర్చిలో విజయరాజు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఏలూరు ఎంపీగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌ను, చింతలపూడి ఎమ్మెల్యేగా తనను గెలపించాలని విజయరాజు ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరలా జగనన్న సీఎం అయితేనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి తన పాలనలో అందించిన సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఏపూరి సూరిబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, మండల అధ్యక్షుడు కొఠారి మోహన్, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, మండల వైఎస్సార్ సీపీ బూత్ కన్వీనర్ ఉప్పలపాటి గోపి, మాజీ జెడ్పీటీసీ కట్టా సత్యన్నారాయణ, నాయకులు ఇనుగంటి సతీష్, రావి కొండయ్య, కోటగిరి హరీష్, కోటగిరి ధీరాజ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫుల్‌జోష్‌లో వైఎస్సార్ సీపీ శ్రేణులు



దుద్దుకూరులో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్యలక్ష్మికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

బుట్టాయగూడెం: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తెల్లం రాజ్యలక్ష్మి, ఏలూరు ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్ పేర్లను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడంతో పోలవరం నియోజకవర్గంలోని పార్టీ శ్రేణుల్లో ఫుల్‌జోష్ నెలకొంది. నియోజకవర్గంలోని 7 మండలాల పరిధిలోని గ్రామాల్లో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్‌లు కట్ చేస్తూ సందడి చేశారు. అలాగే బుట్టాయగూడెం మండలం దుద్దుకూరులో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సందడి నెలకొంది. ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మిని కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుట్టాయగూడెం మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, పార్టీ సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, పోలవరం మండల ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, టి. నర్సాపురం మండల కన్వీనర్ శ్రీనురాజు, నియోజకవర్గ బూత్ కమిటీల ఇన్‌చార్జి వాసిరెడ్డి మధు, నాయకులు యాంఢ్ర రవి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో కవాతు



జి.కొత్తపల్లిలో కవాతు నిర్వహిస్తున్న పోలీస్, మిలటరీ సిబ్బంది

ద్వారకాతిరుమల: సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ముందస్తు చర్యల్లో భాగంగా సమస్యాత్మక గ్రామాలైన మండలంలోని జి.కొత్తపల్లి, దొరసానిపాడు, తిమ్మాపురం గ్రామాల్లో పోలీస్, మిలటరీ సిబ్బంది ఆదివారం కవాతును నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ఈ కవాతును జరిపినట్టు భీమడోలు సీఐ బీబీ రవికుమార్, ఎస్సై జి.సతీష్ తెలిపారు. ఎన్నికల్లో అల్లర్లు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కవాతులో పోలీసు సిబ్బందితో పాటు, 50 మంది మిలటరీ సిబ్బంది పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమం.. జగనన్నకే సాధ్యం



పుప్పాలవారిగూడెంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార బూత్ కిట్లను ఆవిష్కరిస్తున్న విజయరాజు, పార్టీ నేతలు

చింతలపూడి: గడపగడపకూ సంక్షేమ ఫలాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. సుప్రింపేటలో ఆదివారం వైఎస్సార్ సీపీ కార్యకర్తల పరిచయ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు కలిసికట్టుగా పని చేసి చింతలపూడిలో మళ్లీ వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. తాను గెలిస్తే నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు సోదరి, ఈస్ట్ యడవల్లి సర్పంచ్ పొన్నాల అనిత అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దా రాంబాబు నాయక్ , పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గంధం చంటి, మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఎస్.వరలక్ష్మి, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఎ సుబ్బారావు, చందూరి నాగేశ్వరరావు, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎన్నికల ఇన్‌చార్జి కె ఏలియ, ఎస్.కాంతారావు, జి రాజేష్ నాయుడు, చిల్లపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు సైనికుల్లా పనిచేయాలి

లింగపాలెం: చింతలపూడి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయానికి బూత్ కన్వీనర్లు, సభ్యులు సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. ఆదివారం లింగపాలెం మండలం పుప్పాలవారిగూడెంలో పార్టీ ఎన్నికల ప్రచార బూత్ కమిటీ కిట్లను విజయరాజు ఆవిష్కరించి, వాటిని బూత్ కన్వీనర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయరాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహాసంగ్రామాన్ని చూడబోతున్నామని, దాని కోసం ప్రజలను చైతన్యపరిచి నీతి నిజాయితీకి పట్టం కట్టేలా సిద్ధం చేయాలని బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లకు పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి క్షుణంగా వివరించాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలైనా చేస్తాయని, వాటిని తిప్పికొట్టేందుకు జగన్ పాలనలో ప్రతి అంశాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ ఏపూరి సూరిబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కొఠారి మోహన్, మండల బూత్ కన్వీనర్ ఉప్పలపాటి గోపి, బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

కొండరెడ్లకు ఉచిత మెగా వైద్య శిబిరం



ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

పోలవరం రూరల్: మానవసేవే మాధవ సేవగా భావించే వైద్య ప్రముఖులు అరుదుగా ఉంటారని అటువంటి వారిలో గోలి రామారావు ఒకరని కొయ్యలగూడెం మండలం కన్నాపురానికి చెందిన ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ పేర్కొంది. గడ్డపల్లి గ్రామంలోని ఆదివారం రాజమండ్రికి చెందిన ప్రముఖ వైద్యులు గోలి రామారావు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గైనకాలజిస్ట్ పద్మావతి, వైద్యులు పీవీఎస్ఎన్ రాజు నేతృత్వంలో వైద్య బృందంలోని యాభై మందికిపైగా సభ్యులు పంచాయతీ పరిధిలోని ఏడు గ్రామాలకు చెందిన సుమారు వెయ్యి మంది రోగులకు వైద్య సేవలు అందించారు. వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించి సుమారు లక్ష రూపాయల విలువైన ఔషధాలను రామారావు, గిరిజన పెద్దల చేతుల మీదుగా పంపిణీ చేశారు. సర్పంచ్ సుంద్రు శారద, పి.రాము, ఏవీ రాజు, ఎస్‌కే నఈమ్, ఎస్‌కే ఇస్మాయిల్, తేజ, నవీన్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కోడ్ ఎఫెక్ట్



ఎన్నికల కోడ్‌తో విగ్రహాలకు ముసుగువేస్తున్న దృశ్యం

కుక్కునూరు: ఎన్నికల కోడ్ ఎఫెక్ట్‌తో రాజకీయ నాయకుల విగ్రహాలకు అధికారులు ముసుగులు తొడిగారు. అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని గ్రామస్థాయిలో ఉన్న వివిధ పార్టీ నాయకుల విగ్రహాలతో పాటు కోడ్ నిబంధనల మేరకు ఆర్ అండ్‌బీ రోడ్లపై ఉంచిన వివిధ రాజకీయ పార్టీల హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను తొలగించారు. అంతేకాక సచివాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఎండీఎం వెహికిల్స్‌పై ఉన్న నాయకుల ఫొటోలు, బ్యానర్లు కనిపించకుండా వాటి మీద స్టిక్కర్లు అంటించారు.

పేకాటకు అడ్డాగా అటవీప్రాంతం..




పేకాట నిర్వహణ కోసం వేసిన పాక

కుక్కునూరు: మండలంలో అటవీ ప్రాంతమే అడ్డాగా రహస్యంగా పేకాట జోరుగా సాగుతోంది. మండలంలోని శ్రీధర వేలేరు అటవీ ప్రాంతంలో పేకాటరాయుళ్లు తమ ఆటకోసం పాకలు ఏర్పాటు చేసి వాటికి సోలార్ విద్యుత్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్టు తెలుస్తుంది. అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్‌కు సమీపంలో ఈ పేకాట శిబిరాన్ని నిర్వహిస్తుండడం.. అయినప్పటికీ పోలీసులు దీనిని గమనించకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా మండలంలోని అటవీ ప్రాంతాన్ని అడ్డాగా చేసుకోని రహస్యంగా పేకాట, కోడిపందేలు నిర్వహించేవారు. కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అధికారులు జూదక్రీడలపై ఉక్కుపాదం మోపడంతో పందెం రాయుళ్లు పక్కరాష్ట్రాలకు పారిపోయారు. అప్పటినుంచి స్తబ్దుగా ఉన్న పందెంరాయుళ్లు ఇటీవల కాలంలో కొందరి అభయంతో మరలా మండలాన్ని పేకాట హబ్‌గా మార్చేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలుస్తుంది. ఈ విషయమై కుక్కునూరు ఎస్సై రామక్రిష్ణను వివరణ కోరేందుకు ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ

రూ:50 లక్షలతో ఎర్రకాలువ డ్యాం అభివృద్ధి పనులు



కొంగువారిగూడెం ఎర్రకాలువ జలాశయం డ్యాం డ్యాం మెయింట్‌నెస్ పనులు చేపట్టిన దృశ్యం



జంగారెడ్డిగూడెం రూరల్: రైతు సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోంది. రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందించడంతోపాటు సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. మెట్ట ప్రాంత రైతులకు వరప్రదాయినిగా జంగారెడ్డిగూడెం మండలం కొంగువారిగూడెం శ్రీ కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువ జలాశయం నిలుస్తుంది. ఏడాదిలో 365 రోజులు ఎర్రకాలువ జలాశయం నీటితో కళకళలాడుతుంది. ప్రతి రబీ, ఖరీఫ్ సీజన్‌లో కుడి, ఎడమ కాలువల ద్వారా అందిస్తున్న సాగునీటిని వినియోగించుకుంటూ రైతులు వ్యవసాయ రంగంలో రాణిస్తున్నారు. అటు రైతులకు వ్యవసాయానికి మరో వైపు పర్యాటకు పర్యాటక కేంద్రంగా ఎర్రకాలువ జలాశయం ప్రాంతాలు ఆకట్టుకుంటున్నాయి. ప్రభుత్వం కేకేఎం ఎర్రకాలువ జలాశయం డ్యాం అభివృద్ధికి ఆపరేషన్ మెయింట్‌నెన్స్ నిధులు రూ.50 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో డ్యాం, సాగునీటి విడుదల చేసే కుడి, ఎడమ కాలువల మరమ్మతులను పూర్తిచేశారు. దీంతో ఏ ఆటంకం లేకుండా రైతులకు సాగునీరు అందుతోంది.

15వేల ఎకరాలకు సాగునీరు

ప్రతి ఏటా ఎర్రకాలువ కుడి, ఎడమ కాలువల ద్వారా రైతులకు జలవనరుల శాఖ అధికారులు సాగునీటి అందిస్తున్నారు. కుడి కాలువ ద్వారా 10వేల ఎకరాలకు, ఎడమ కాలువ ద్వారా 5వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నారు. 10,400 మంది రైతులు ఎర్రకాలువపై సాగునీటికి ఆధారపడుతూ, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుంటూ, రైతు భరోసా కేంద్రాల సేవలను వినియోగించుకుంటూ మెట్ట రైతులు వ్యవసాయ రంగంలో రాణిస్తున్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన చేస్తుందని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యంగా..



ప్రస్తుత ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను, సబ్సిడీలను అందిస్తుంది,. పథకాలను సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని ఇరిగేషన్ శాఖ ద్వారా ఎర్రకాలువ నుంచి అందించే సాగునీటిని వినియోగించుకుని, రైతు భరోసా సేవలను ఉపయోగించుకుంటూ వ్యవసాయ రంగంలో రాణిస్తున్నాం.

– బడే సత్యనారాయణ, పుట్లగట్లగూడెం, రైతు

రూ.50 లక్షల నిధులతో డ్యాం పనులు



ఆపరేషన్ మెయింట్‌నెస్ నిధులు రూ.50 లక్షలతో ఎర్రకాలువ డ్యాం మరమ్మతులు పూర్తయ్యాయి. వరదలకు ధ్వంసమై నష్టపోయిన అక్విడెక్ట్, ఎర్రకాలువ ప్రధాన కాలువ డ్రాఫ్ట్ వద్ద గట్టు పటిష్టతకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఖరీఫ్, రబీ సీజన్‌లో పూర్తి స్థాయిలో సాగునీటిని అందిస్తున్నాం. జలాశయంలో సాగుకి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయి.

– ఎర్రకాలువ ప్రాజెక్టు ఏఈ భాస్కరరావు